## PLASTIC FREE ENVIRONMENT RALLY AND CLEAN AND GREEN ACTIVITY IN VIJAYAWADA RAILWAY STATION- 19TH OCTOBER 2022

# Organised by NSS units

National Service Scheme State Officer Sri Ashok Reddy said that everyone should work hard to make people aware of the threats to life caused by the use of plastic. KBN College National Service Scheme organized awareness of Clean India Campaign 2.0 – Plastic Free Environment program on 19.10.23. On this occasion, the students who started the rally from the college picked up the garbage on platforms one, six and seven of the railway station and created awareness among the local passengers. Sri Ashok Reddy, who was the chief guest on this occasion, said that the use of plastic is causing great harm to the environment. In particular, the youth and children are also getting affected by this plastic which has become a house hold product. Sri PL Ramesh, Vice Principal of the college who started the rally said that the students should be responsible for the social consciousness. The use of plastic has increased recently. It affects human development in all ways. Everyone is advised to be aware on this. Vijayawada Railway Station Chief Health Officer Sri Prabhat ranjan said that efforts are being made to keep the premises of the railway station clean around the clock 24 hours a day. By creating awareness among the passengers, by vigilance of the staff, plastic waste is being removed and disposed off properly. NSS officers Sri VSeshagiri Rao, Sri D Pawankumar, teachers Sri Hemant kumar, Sri Ch.Ravindra and others participated in this program.

### PHOTOS & PAPER CUTTINGS





# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ప్లాస్టిక్ వినియోగంపై సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి పి.అశోక్‌రెడ్డి అన్నారు. కేబీఎన్ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కేంద్ర యువజన శాఖ ఆదేశానుసారం క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 – ప్లాస్టిక్ ఫ్రీ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన, ప్లాస్టిక్ చెత్త తొలగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి ర్యాలీగా వెళ్లిన విద్యార్థులు రైల్వేస్టేషన్‌లోని ఒకటి, ఆరు, ఏడు ప్లాట్‌ఫారమ్‌లపై చెత్తను ఏరి, స్థానిక ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని చెప్పారు. దీనిపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ముఖ్యంగా జాతీయ సేవా పథకం విద్యార్థులు క్లీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనటంతో పాటుగా చుట్టూ ఉన్న ప్రజలకు దాని అవశ్యకతను తెలియజేయాలని సూచించారు. తొలుత ర్యాలీని ప్రారంభించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక చైతన్యానికి పాటుపడాలన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ చీఫ్ హెల్త్ ఆఫీసర్ ప్రభాత్‌రంజాన్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో 24 గంటలూ పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు వీఎస్‌రావు, డి.పవన్‌కుమార్, అధ్యాపకులు హేమంత్‌కుమార్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సాక్షి విజయవాడ సిటీ Thu, 20 October 2022 https://epaper.sakshi.com/c/70600683




[redacted]

# ప్లాస్టిక్ వ్యర్థాల అనర్థాలపై చైతన్యం పొందాలి

- జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి అశోక్‌రెడ్డి




విద్యార్థులకు సూచనలిస్తున్న ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి అశోక్‌రెడ్డి

వన్‌టౌన్, అక్టోబరు 19: ప్లాస్టిక్ వ్యర్థాల అనర్థాలపై ప్రతి ఒక్కరూ చైతన్యం పొందాలని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ ఎస్) రాష్ట్ర అధికారి అశోక్‌రెడ్డి అన్నారు. కేంద్ర యువజన శాఖ ఆదేశాల మేరకు కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0 ఫ్రీ ప్లాస్టిక్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి రైల్వేస్టేషన్ ఒకటి, ఆరు, ఏడు ప్లాట్ ఫారాలపై చెత్తను ఏరివేసి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను వినియోగించవద్దన్నారు. ర్యాలీని వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ ప్రారంభించి ప్లాస్టిక్‌రహిత నగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. విజయవాడ రైల్వేస్టేషన్ ముఖ్యవైద్య ఆరోగ్య అధికారి ప్రభాత్ రంజన్ మాట్లాడుతూ 24 గంటలూ రైల్వేస్టేషన్‌ను పరి శుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు వీఎస్‌రావు, డి. పవన్‌కుమార్, అధ్యాపకులు హేమంత్‌కుమార్, రవీంద్ర పాల్గొన్నారు.

[redacted]